పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్యంపై దృష్టి సారించాలి

● ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ రూరల్ : సూర్యతండా తీజ్ ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

పెద్దఅడిశర్లపల్లి, ఆగస్టు 23: పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే బాలూనాయక్ సూచించారు. దేవరకొండలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం పీఏపల్లి మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నందున సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీఓ వెంకన్న ఉన్నారు.

సూర్యతండాలో ఘనంగా తీజ్ వేడుకలు

దేవరకొండరూరల్ : మండలంలోని సూర్యతండాలో గిరిజనులు తీజ్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పాల్గొని బంజారుల ఆరాధ్యదైవం దండి మేరామా, సేవాలాల్‌మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేశారు. బంజారా ఆడబిడ్డలు, నాయకులతో కలిసి సంప్రదాయనృత్యాలు చేస్తూ ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం విక్రేతల అరెస్ట్

● 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, ఆగస్టు 23 : రేషన్ బియ్యం పాలిష్ పట్టి నూకలుగా మార్చి విక్రయిస్తున్న 9 మంది వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు 200 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ రాజశేఖర్‌రాజు వివరాలు వెల్లడించారు. ఈనెల 12న మిర్యాలగూడ మండలం జంకుతండాలోని శ్రీలక్ష్మీ మినీ రైస్ మిల్లు వద్ద రెండు వాహనాల్లో రేషన్ బియ్యం ఉన్నాయనే సమాచారంతో దాడులు నిర్వహించి మిల్లు యజమాని ధనావత్ నరేందర్‌ను అదుపులో తీసుకొని విచారించారు. గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసే వ్యాపారుల నుంచి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని పాలిష్ పట్టి నూకలుగా మార్చి వాటిని ట్రేడింగ్ పేపర్లుగా ఉపయోగించి హైదరాబాద్‌లోని వివిధ కంపెనీల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. రెండు వాహనాల్లో 391 బస్తాల్లో ఉన్న సుమారు 200 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ దందాలో ధనావత్ నరేందర్‌తోపాటు రమావత్ శ్రీను, ధీరావత్ సోని, ఊట్ల వెంకటేశ్వర్‌రావు, పసుమర్తి నాగేశ్వర్‌రావు, బీర్ల వెంకట్‌రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, రామయ్యఉన్నారని, 9 మందిని అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో సీఐ వీరబాబు, ఎస్ఐ నరేశ్, కానిస్టేబుళ్లు నాగేశ్వర్‌రావు, దస్రూ, శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, నాగయ్య, సైదయ్య, మహేశ్, సైదానాయక్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

గుర్రంపోడ్ :చామలేడు గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన 160 కిలోల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఏఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన సముద్రాల రాజు కార్డుదారుల నుంచి బి య్యం కొనుగోలు చేసి ఇతరులకు అమ్ముతున్నారనే సమాచారంతో ఇంట్లో సోదాలు చేయ గా బియ్యం లభించినట్లు చెప్పారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్ల ఏఎస్ఐ తెలిపారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డాక్టర్ శ్రీనివాస్‌రావు

కుట్టు మిషన్లను బహూకరిస్తున్న ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రావు, శాస్త్రవేత్తలు

త్రిపురారం, ఆగస్టు 23: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు అన్నారు. ఎస్సీ ఉప ప్రణాళిక 2024-25 సంవత్సరంలో మండలంలోని మహిళలకు ఈనెల 21 నుంచి 23 వరకు కేవీకేలో త్రిపురారం, అనుముల, మిర్యాలగూడ మండలాలకు చెందిన 20 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్ష ఇచ్చారు. అనంతరం శిక్షణలో పొందిన వారిలో పది మందికి కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఎ.రాములమ్మ, కె.చంద్రశేఖర్, ఎస్.పల్లవి, మహిళలు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ గూడెం యూత్ కార్యవర్గం

చిట్యాల, ఆగస్టు 23 : ముత్యాలమ్మ గూడెం (ఎంజీ) యూత్ అధ్యక్షుడిగా నల్ల నర్సిరెడ్డి ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సంఘం సమావేశంలో గౌరవ అధ్యక్షుడిగా కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, సలహాదారులుగా ఏళ్ల మల్లేశం, బెల్లి సత్తయ్య, బొడ్డుపల్లి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా కొంపెల్లి రవి, నల్ల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కమ్మంపాటి మల్లేశ్, కోశాధికారిగా దేశబోయిన సైదులు, సహాయ కార్యదర్శులుగా సిరసనవాడ కృష్ణ, దమ్మాల నరేందర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా సిలివేరు కిరణ్‌ను ఎన్నుకున్నారు.

చేతబడి నెపంతో వృద్ధుడిపై దాడి

అడవిదేవులపల్లి, ఆగస్టు 23: చేతబడి నెపంతో ఓ వృద్ధుడిపై ముగ్గురు దాడి చేసిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన జానకి కొండయ్య(75)పై అదే గ్రామానికి చెందిన నర్సింహారావు తమ కుటుంబానికి చేతబడి చేస్తున్నాడనే అనుమానం అతడి భార్య మంగమ్మ, కూతురు కలిసి మధ్యాహ్నం కొండయ్య ఇంట్లోకి వచ్చి కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారు. దాంతో కొండయ్య కుమారుడు లింగయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు

కొండమల్లేపల్లి, ఆగస్టు 23 : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్‌లో టెన్త్, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు హెచ్ఎం రమావత్ నాగేశ్వర్‌రావుతెలిపారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2024-25 సంవత్సరానికి 10వ తరగతి, ఇంటర్‌లలో ప్రవేశాల అడ్మిషన్లు ప్రారంభమైనట్లు చెప్పారు. అనంతరం అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ నేనావత్ జాన్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనకు సహకరించాలి

● ఎస్పీ శరత్ చంద్రపవార్
● జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులు, ర్యాలీలు

నార్కట్‌పల్లి : అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్ చంద్రపవార్

నార్కట్‌పల్లి, ఆగస్టు 23 : మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. మిషన్ పరివర్తన్‌లో భాగంగా శుక్రవారం స్థానిక కామినేని వైద్య కళాశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలన, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా, యాంటీ ర్యాగింగ్ చట్టాలు, సైబర్ నేరాలపై మెడికల్ కాలేజీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీ ఏర్పాటు చేసి మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మాదక ద్రవ్యాలకు సంబంధించి టోల్‌ఫ్రీ నంబర్ 8712670266 కు సమాచారం ఇవ్వాలన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, సైబర్ క్రైం డీఎస్పీ లక్ష్మీనారాయణ, షీటీమ్ ఇన్‌చార్జి సీఐ కరుణాకర్, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతి కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బాబా సాహెబ్ కాడగి, డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మహేశ్, డాక్టర్లు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి : డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ : విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు సూచించారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో స్థానిక కేవీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. మాదకద్రవ్యాల విక్రయాల వివరాలు, పోలీసులకు సమాచారం అందిస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. టూటౌన్ సీఐ నాగార్జున, వన్‌టౌన్ ఎస్ఐలు సుధీర్‌కుమార్, శేఖర్ పాల్గొన్నారు.

● త్రిపురారం: మండల సమాఖ్య ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానికసమాఖ్య కార్యాలయం నుంచి ప్రధాన సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ విజయకుమారి, ఏపీఎం అశోక్, సీఆర్పీ రేణుక, సీసీలు దేవసింగ్, మురళి, హేమానాయక్ పాల్గొన్నారు.

● పెద్దఅడిశర్లపల్లి : గుడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి సీఐ ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నర్సింహులు, ఎంఈఓ రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● నకిరేకల్ : మండలకేంద్రంలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం 'చేయి చేయి కలుపుదాం-గంజాయిని నిర్మూలించుదాం' అనే నినాదంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో మానవహారం నిర్వహించి అధికారులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ చంద్రశేఖర్, సీడీపీఓ ఆశ్రా అంజుమ్, ఎక్సైజ్ ఎస్ఐలు భానుప్రకాశ్, ఎస్‌కే చాంద్‌బీ, ఏపీఎం నరహరి, సీసీ కొండ మట్టయ్య, ఏపీఓ రమణయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత పాల్గొన్నారు.

● కట్టంగూర్ : మండల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం కట్టంగూర్‌లో డ్రగ్స్ నివారణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎస్ఐ ఎన్.శ్రీను మాట్లాడుతూ గంజాయి తాగడం వల్ల యువత పెడదోవ పట్టి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారు. కార్యక్రమంలో ఏపీఓ కస్పరాజు సైదులు, ఏపీఓ కడెం రాంమోహన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు తాటిపాముల చైతన్య, సీసీలు కాడింగ్ శంకర్, వెంకన్న, మల్లేశ్వరీ పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి :మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గంజాయిని నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఓ డీపీఓ మోహన్ రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, ఏపీఓ యాదయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పీఏపల్లి : గుడిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాట్లాడుతున్న సీఐ ధనుంజయ్‌గౌడ్

నకిరేకల్ : మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మానవహారం నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది

అమ్మ పేరిట ఒక్క మొక్క : డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి

కనగల్ మండలం జీ.యడవెల్లిలో మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, ఆగస్టు 23 : అమ్మ పేరిట మొక్కలు నాటి బతికించాలని డీఆర్‌డీఓ పీడీ శేఖర్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన ఏక్ పేడ్ మాకే నామీ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కనగల్ మండలం జీ యడవెల్లి గ్రామంలో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జయరాం, ఎంపీఓ సుమలత, ఏపీఓ సుధాకర్, ఏపీఎం సంకు హరి, ఈపీ నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్ హరికృష్ణ, ధనలక్ష్మి, రమేశ్ ఉన్నారు.

సామూహిక కుంకుమార్చన

నల్లగొండ పాతబస్తీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారికి ఒడిబియ్యం పోస్తున్న మహిళలు

రామగిరి, ఆగస్టు 23: శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని నల్లగొండలోని శ్రీ సంతోషిమాత దేవస్థానంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్‌కు ఉదయం ప్రత్యేక అభిషేకం, అలంకరణ చేశారు. అనంతరం అమ్మవారి భక్తులు ఒడిబియ్యంతోపాటు చీరెలను సమర్పించారు. కార్యక్రమంలో అర్చకులు, దేవాలయం నిర్వాహకులు, మహిళలు పాల్గొన్నారు.

డిండి ఎత్తిపోతల డీపీఆర్‌ను ఆమోదించాలి: సీపీఎం

మునుగోడు(గట్టుప్పల్)ఆగస్టు 23 డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు కొనసాగుతుందని సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు బండ శ్రీశైలు స్పష్టం చేశారు. శుక్రవారం రిలే దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఆయన రిలే దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణ అనుమతుల నుంచి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు పూర్తయ్యేంతవరకు సీపీఎం ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు ఉంటాయన్నారు. సీపీఎం గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ తదితరులు పాల్గొనగా నిరాహార దీక్షలకు బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఇడం కైలాసం, నాయకులు మాల్గా శ్రీశైలం, వాయిల్లా వెంకటేశం సంఘీభావం తెలిపారు.

అద్దె వాహనాలకు దరఖాస్తులు

నీలగిరి, ఆగస్టు 23: జిల్లాలోని గిరిజనులకు వైద్య సౌకర్యాలు అందించేందుకు సంచార వైద్యశాలలు ఏర్పాటుకు అద్దె వాహనాలు అవసరం ఉన్నందున అసక్తి గల వారు డీఎంహెచ్ఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. చందంపేట, డిండి, పెద్దవూర, మండలాల్లో ట్రైబుల్ ప్రజలకు వైద్యసేవలు అందించేందుకు 7-8 సిట్టింగ్ కలిగిన అద్దె వాహనాలు(ట్యాక్స్ ప్లేట్స్) ఉండాలని సూచించారు. నెలకు రూ. 45 వేలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు.

అక్రమంగా వసూళ్లకు పాల్పడితే చర్యలు : ఎస్ఐ

పెద్దవూర, ఆగస్టు 23 : హిజ్రాల సాకుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వీరాబాబు అన్నారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్-జడ్చర్ల హైవేపై మండలంలోని పోతూనూర్ నూతన టోల్‌ప్లాజా వద్ద వాహన దారుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతూ వాహన దారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దాంతో ఎస్ఐ శుక్రవారం 4గురు హిజ్రాలను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఏడు ట్రాక్టర్ల బ్యాటరీలు చోరీ

నల్లగొండ సిటీ, ఆగస్టు 23 : కనగల్ మండలం కేతీతండా,ఇస్లాంనగర్‌లో ఇంటి ముందు నిలిచి ఉన్న ట్రాక్టర్ల బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. బాధితులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్లాంనగర్‌కు చెందిన లతీఫ్‌కు చెందిన రెండు ట్రాక్టర్లు, రజాక్‌కు చెందిన ఒక బ్యాటరీ, సయ్యద్ ఖాసీంకు చెందిన బ్యాటరీతో పాటు కేబీ తండాకు చెందిన మరో మూడు ట్రాక్టర్ల బ్యాటరీలను ఎత్తుకెళ్లారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.

తడకమళ్ల పాఠశాల సందర్శన

మిర్యాలగూడ, ఆగస్టు 23 : మండలంలోని తడకమళ్ల గ్రామ ప్రాథమిక పాఠశాల తరగతి గదులను ఎంపీడీఓ శేషగిరిశర్మ శుక్రవారం సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న నాలుగు తరగతి గదులను ఖాళీ చేయించి నిర్మాణంలో ఉన్న తరగతి గదుల్లో విద్యార్థులు కూర్చొనే విధంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు నిల్వ ఉండడంతో గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగింపజేశారు. వర్షాలు కురుస్తున్నందున ప్రహరీ వద్ద, విద్యుత్ స్తంభాల వద్దకు విద్యార్థులు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్ ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీఓ

శాలిగౌరారం, ఆగస్టు 23 : పరిసరాలను పరిశుభ్రంగా ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరుతూ శుక్రవారం శాలిగౌరారం పంచాయతీ పరిధిలోని బాలిశెట్టిగూడెంలో పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి విజయ్, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చెట్టును ఢీకొట్టిన బైక్.. వ్యక్తి మృతి

నల్లగొండ సిటీ, ఆగస్టు 23 : బైక్ అదుపు తప్పి చెట్టుకు ఢీకొనడం వ్యక్తి మృతి చెందగా ఇద్దరికి గాయాలయ్యాయి. ఘటన కనగల్ మండలంలో గురువారం రాత్రి జరిగింది. కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. నార్కట్‌పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన మామిడి సైదులు, మాతంగి ప్రసాద్, మామిడి ఎల్లయ్య తమ సమీప బంధువు వివాహానికి దర్వేశిపురం వచ్చి తిరిగి వెళ్తున్నారు. ఈ క్రమంలో సైదులు బైక్‌ను అతివేగంగా నడపడంతో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టాడు. ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో 108లో నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మామిడి ఎల్లయ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి కుమారుడు వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

'హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి'

దామరచర్ల, ఆగస్టు 23: మండల కేంద్రంలోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ధీరావత్ వీరన్ననాయక్ డిమాండ్ చేశారు. గత విద్యాసంవత్సరం మండల కేంద్రంలో పాఠశాలను ఏర్పాటు చేసి అడ్మిషన్లు తీసుకొని అద్దెభవనంలో నడిపించారని, మూడునెలలు గడవక ముందే ఎలాంటి సమాచారం లేకుండా పాఠశాలకు తాళం వేసి ఉడాయించారని తెలిపారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వేలాది రూపాయలు ఫీజులు చెల్లించిన తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారన్నారు. విద్యార్థులకు న్యాయం చేయాలంటూ వాడపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

ఉన్నత విద్యవకాశాలకు దిక్సూచి బీఆర్ఏఓయూ

● యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఏఓయూ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ధర్మానాయక్

రామగిరి, ఆగస్టు 23 : ఉన్నత విద్యను చేరువ చేసేలా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దిక్సూచిగా ఉంటూ విద్యవకాశాలను అందిస్తున్నదని ఆ యూనివర్సిటీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.ధర్మానాయక్ తెలిపారు. నల్లగొండలోని ఉమెన్స్ కళాశాలలో యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఏఓయూలో 2024-25 విద్యా సంవత్సరంలో అడ్మిషన్లకు ఈ నెల 31వరకు అవకాశం ఉందని తెలిపారు. యూడీ(డిగ్రీ), వివిధ పీజీ కోర్సులు, డిప్లొమోతోపాటు ఎంబీఏ, ఎంఎల్ఐసీ కోర్సులో చేరవచ్చని వెల్లడించారు. మహిళలకు నల్లగొండలోని ఉమెన్స్ కళాశాలలో ప్రత్యేక స్టడీ సెంటర్ ఉందని తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసారాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళాశాల వివిధ విభాగాల హెచ్ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం ఎన్‌జీ కళాశాలలో నిర్వహిస్తున్న పీజీ ద్వితీయ సంవత్సరం పరీక్షలను తనిఖీ చేశారు. ఆయన వెంట రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు, బీఆర్ఏఓయు హైదరాబాద్ అధ్యాపకులు డాక్టర్ ఆంజనేయులు, రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ సిబ్బంది శ్రీకాంత్, బద్దం మహేశ్, రేఖ్య , ఉమెన్స్ కళాశాల జూక్టో శంకర్ తదిరతులున్నారు.

నైపుణ్యాలను పెంచుకుంటే ఉజ్వల భవిష్యత్

● ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసారాజు

మాట్లాడుతున్న ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీనివాసారాజు

రామగిరి, ఆగస్టు 23 : విద్యార్థినులు డిగ్రీతో పాటు వివిధ సబ్జెక్టుల్లో నైపుణ్యాలు పెంచుకుంటే వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉమెన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శ్రీనివాసారాజు, కెరీయర్ గైడెన్స్ కన్వీనర్ డాక్టర్ టి. శ్రీనివాస్ సూచించారు. సీసీఈ శ్రీధర్స్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నల్లగొండలోని ఉమెన్స్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై పీపీటీ ప్రజెంటేషన్స్‌తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులతో విద్యార్థుల్లో చైతన్యం కలిగి జీవిత లక్ష్యం నిర్దేశించుకునే అవకాశం కలుగుతుందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కన్వీనర్ శ్రీనివాస్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌తో విద్యార్థులకు అవగాహన కల్పించి స్